క్లుప్తంగా

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



అనిగండ్లపాడు (పెనుగంచిప్రోలు): రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం అన్నారు. మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి గ్రామంలో ఆరోగ్య శిబిరాలను నిర్వహించి ఉచితంగా మందులు కూడా అందించటం జరిగిందన్నారు. తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వి.అమ్మాజీని ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు గంగూరి ప్రసాద్, ఆర్ఐ జనార్ధనరావు, వీఆర్వో ప్రకాష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఏసీపీగా రవికిరణ్ బాధ్యతల స్వీకరణ



నందిగామ: డివిజన్ ఏసీపీగా డాక్టర్ బి. రవికిరణ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న జనార్ధన్ నాయుడు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో విజయవాడ సౌత్ డివిజన్ ఏసీపీ గా పనిచేస్తున్న రవికిరణ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డివిజన్ పరిధిలోని అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఓటర్ల జాబితాలో పేర్లు పరిశీలించుకోవాలి



నందిగామ: ప్రతి ఒక్కరూ కొత్తగా విడుదలైన ఓటర్ల జాబితాలో పేరును పరిశీలించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కే హేమమాలిని సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం పట్టణంలోని బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితాలకు సంబంధించి అన్ని అంశాలపై చర్చించిన అనంతరం ఆమె మాట్లాడుతూ కొత్తగా విడుదలైన ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఓటరు ఒక్కసారి జాబితాను పరిశీలించుకోవాలన్నారు. ముఖ్యంగా ఓటరు జాబితాలో పేర్లు తప్పులు దొర్లితే సవరణ చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో ఏఈ ఫణి శ్రీనివాసరావు , పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి భద్రత అందరి బాధ్యత
ఆర్టీవో పద్మావతి

నందిగామ: రహదారి భద్రత అందరి బాధ్యతగా భావించాలని ఆర్టీవో ఎం.పద్మావతి సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక రవాణశాఖ కార్యాలయం వద్ద రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమంతో పాటు స్వర ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్టీవో మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్స్ పొందాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకొని వాహనం నడపాలన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో 124 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ రాజు, పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌జైల్‌ను సందర్శించిన న్యాయమూర్తులు

నందిగామ: పట్టణంలోని సబ్ జైల్‌ను మంగళవారం కృష్ణా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి రామకృష్ణయ్య సందర్శించారు. స్థానిక న్యాయమూర్తులు లక్ష్మీరాజ్యం, షేక్ రియాజ్, ఎం.రేష్మ లతో కలిసి సబ్ జైల్‌ను సందర్శించారు. అక్కడ శిక్షను అనుభవిస్తున్న ఖైదీలతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామకృష్ణయ్యను న్యాయవాదులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

భర్తపై భార్య, కుమారుడు దాడి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): వేరే మహిళతో సహజీవనం చేస్తున్న భర్తపై భార్య, కుమారుడు దాడిచేశారు. సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం...విజయవాడ సింగ్‌నగర్‌కు చెందిన కనకం విజయలక్ష్మి తన భర్తతో మనస్పర్ధలు రావడంతో రెండేళ్ల కిందట విడిపోయి కొండపల్లి చైతన్యనగర్‌లో ఉంటోంది. ఆమె సింగ్‌నగర్‌కు చెందిన సత్యనారాయణతో సహజీవనం చేస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి విజయలక్ష్మి ఇంటికి సత్యనారాయణ వచ్చాడు. వారు ఇంటిలో ఉండగా సత్యనారాయణ భార్య శివరామలక్ష్మి, కుమారుడు సాయి కలిసి వారిపై దాడిచేశారు. దాడిలో విజయలక్ష్మికి తీవ్ర గాయాలు, సత్యనారాయణకు స్వల్ప గాయాలు అయ్యాయి. బాధితురాలు విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రైతులకు తోడుగా పెనుగంచిప్రోలు సొసైటీ

- సొసైటీ వార్షిక టర్నోవర్ రూ.85 కోట్లు
- సంఘం తరుపున పెట్రోల్ బంక్ నిర్వహణ
- త్వరలో జనరిక్ ఔషధ కేంద్రం ప్రారంభం

పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): ఉమ్మడి కృష్ణా జిల్లాలో పెనుగంచిప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రూ.85 కోట్ల టర్నోవర్‌తో అభివృద్ధి దిశగా పయనిస్తోంది. ముఖ్యంగా అన్నదాతలకు అన్ని రకాల రుణాలు అందిస్తూ వారికి అండగా ఉంటోంది. ఇప్పటికే లాకర్, క్యాష్ కౌంటర్‌తో పాటు, స్ట్రాంగ్ రూం వంటి సదుపాయాలతో సేవలు అందిస్తోంది. ప్రస్తుతం రూ.18 లక్షలతో అధికారులు సంఘ కార్యాలయానికి మరమ్మతులు నిర్వహిస్తూ మరిన్ని సదుపాయాలు కల్పిస్తున్నారు. సంఘంలో మొత్తం 2,870 మంది రైతులకు సభ్యత్వం ఉంది.

డ్వాక్రా సంఘాలకు అత్యధిక రుణాలు

సొసైటీ ద్వారా డ్వాక్రా సంఘాలకు అత్యధికంగా రుణాలు ఇచ్చారు. ఒక్కొక్క డ్వాక్రా గ్రూపునకు గరిష్టంగా రూ.15 లక్షల వరకు రుణం ఇచ్చారు. సంఘంలో మొత్తం 64 గ్రూపులు ఉండగా రూ.7.39 కోట్ల రుణాలు ఇచ్చారు. రైతు నేస్తం కింద 23 మందికి రూ.2.60 కోట్లు, దీర్ఘకాలిక రుణాల కింద 412 మందికి రూ.23.02 కోట్లు, కర్షకమిత్ర కింద 77 మందికి రూ.9.09 కోట్లు, పంట రుణాల కింద 914 మంది రైతులకు రూ.13.23 కోట్లు, బంగారం తాకట్టు కింద 134 మందికి రూ.1.56 కోట్ల రుణాలు ఇచ్చారు.

పెట్రోల్ బంక్ నిర్వహణతో ఆదాయం

జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సహకారంతో సంఘం తరఫున ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ద్వారా నెలకు రూ.లక్షకు పైగా ఆదాయం సొసైటీకి సమకూరుతోంది. ఏడాదికి రూ.12 లక్షలకు పైగా పెట్రోలు బంకు ద్వారా ఆదాయం వస్తుండగా సిబ్బంది జీతాలకు ఇబ్బందులు లేకుండా పోతోంది. సంఘం ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ ఏడాది 10,482 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి రూ.2.35 కోట్ల వ్యాపారం చేశారు. పెనుగంచిప్రోలు ప్రాథమిక సహకార పరపతి సంఘం అంచలంచెలుగా ఎదుగుతూ రైతులకు రుణాలు ఇవ్వటమే కాకుండా కొత్తగా జనరిక్ ఔషధ విక్రయ రంగంలోకి అడుగిడుతోంది. కొద్దిరోజుల్లో జనరిక్ ఔషధ కేంద్రం ప్రారంభం కానుంది.



సంఘం తరుపున నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్



పెనుగంచిప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనం



ప్రారంభం కానున్న జనరిక్ ఔషధ కేంద్రం

రైతులకు పంట రుణాలు



సహకార సంఘంలో సభ్యత్వం ఉన్న ప్రతి రైతుకూ పంట రుణం ఇస్తున్నాం. ఉమ్మడి కృష్ణా జిల్లాలోనే తమ సంఘం ముందంజలో ఉంది. రూ.85 కోట్లు టర్నోవర్ సాధించాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కృషితో సంఘం తరుపున పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకున్నాం. అది లాభాల బాటలో ఉండటం ఎంతో సంతోషం కలిగిస్తోంది

– గింజుపల్లి నరసింహారావు, సంఘ అధ్యక్షుడు

రుణాల రికవరీ బాగుంది



సంఘ అభివృద్ధిలో జిల్లా సహకార బ్యాంక్ అధికారులు, పాలకవర్గం, గ్రామ నాయకుల, రైతుల సహకారం ఉంది. రైతులకు ఎప్పుడు ఏరుణం కావాలన్నా తక్షణం అందిస్తున్నాం. సంఘంలో తీసుకున్న రుణాలకు రికవరీ బాగుండటంతో రుణాలు విరివిగా అందిస్తున్నాం. రూ.18 లక్షలతో సంఘంలో మరమ్మతులు నిర్వహిస్తుండటంతో పాటు కేంద్రం ప్రభుత్వం వారి జనరిక్ ఔషధ కేంద్రం ప్రారంభిస్తున్నాం.

–ఎస్ కొండలుశర్మ, సంఘ సీఈఓ

మండల అభివృద్ధికి కృషి చేయాలి

జుజ్జూరు(వీరులపాడు): అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ కోటేరు లక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని జుజ్జూరు గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను సిబ్బంది, ప్రజా ప్రతినిధులతో కలిసి మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని, అందుకు ప్రజా ప్రతినిధులుగా తామంతా పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. నూతన ఎంపీడీవో శివపార్వతి మాట్లాడుతూ మండల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ షేక్ నాగుల్‌మీరా, సర్పంచ్ రమావత్ కోటి, ఎంపీటీసీ సభ్యులు తోట నారాయణరావు, ఇప్పల సత్యనారాయణ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు షేక్ జయాలుద్దిన్, పీఆర్ ఏఈ రవికుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో మెరుగైన వైద్యం

మల్కాపురం(జగ్గయ్యపేట): గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తోందని బూచవరం వైద్యాధికారి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. గ్రామంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ద్వారా అన్ని రకాల వైద్య పరీక్షలు, వైద్య సేవలందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం 200 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కీర్తిరెడ్డి, పాండురంగారావు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు
- పెండ్యాలలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

పెండ్యాల(కంచికచర్ల): ప్రజలందరికీ తమ ప్రభుత్వంలో మేలు జరిగితేనే రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ప్రజలంతా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. మండలంలోని పెండ్యాల గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే ఐదోరోజు మంగళవారం పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలుకరించి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాల గురించి లబ్ధిరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఇంటి ముంగిటకే తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అమ్మ ఒడి, ఆసరా, చేయూత, చేదోడు, రైతు భరోసా, విద్యా కానుక, వసతిదీవెన వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని, ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే నన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, ఎంపీటీసీ సభ్యులు షేక్ బడేహాజరత్, సొసైటీ అధ్యక్షుడు కోదాటి రామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ షేక్ చాన్ బహదూర్, మాజీ సర్పంచి షేక్ ఖాజాపాషా, నాయకులు షేక్ నిష్సార్‌పాషా, ఫయాంపాషా, ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి వనిత, వీఆర్వోలు కాంతారావు, బ్రహ్మం గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



పెండ్యాలలో పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

జగ్గయ్యపేట అర్బన్: పట్టణ ప్రజలకు నీటిని సరఫరా చేసే హెడ్ వాటర్ వర్క్స్ వద్ద ప్రధాన పైపులైన్‌లో ఏర్పడిన లీకేజీ కారణంగా పట్టణంలో పలు వార్డుల్లో నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో మున్సిపల్ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగమల్లేశ్వరరావు నీటి సరఫరా నిలిచిపోయిన ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు 10 ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. కాగా వార్డుల్లో సుమారు 24 ప్రాంతాల్లో సచివాలయాల ఎమినిటీ సెక్రటరీల ద్వారా ట్యాంకర్లతో నీటి సరఫరా కార్యక్రమాన్ని మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పర్యవేక్షించారు. హెడ్‌వాటర్ వర్క్స్ వద్ద జరుగుతున్న మరమ్మతుల దృష్ట్యా మరొక మూడు రోజుల పాటు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామన్నారు.



నీటి సరఫరా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్

బస్టాండ్ నిర్మాణ పనుల పరిశీలన

జగ్గయ్యపేట అర్బన్: పట్టణ సమీపంలో జాతీయ రహదారికి ఆనుకుని నిర్మిస్తున్న ఆర్టీసీ బస్టాండ్‌ను ఆర్టీసీ డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టేషన్ ఆఫీసర్ వై.దానం మంగళవారం పరిశీలించారు. ముగింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ అతి త్వరలో ప్రారంభోత్సవానికి ఆర్టీసీ బస్టాండ్ సిద్ధం అవుతుందని తెలిపారు. జగ్గయ్యపేట పట్టణ ప్రజలు హైదరాబాద్‌తో పాటు మిగత ప్రదేశాలకు వెళ్లడానికి హైవే బస్టాండ్ లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జగ్గయ్యపేట పట్టణాన్ని పక్కన ఉన్న కోదాడ, నందిగామ పట్టణాల వలే హైవేపై విస్తరింపజేయాలనే తలంపుతో హైవేపై బస్టాండ్ నిర్మాణం చేపట్టారని తెలిపారు. సమస్యను ఏపీఎస్ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సుమారు రూ.కోటి వ్యయంతో హైవే బస్టాండ్ నిర్మాణం దాదాపు పూర్తి చేశారన్నారు. ఈనెలాఖరు నాటికి ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, డీఈఈ శివకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, ఆర్టీసీ అధికారి దానం తదితరులు

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట నూతన తహసీల్దార్‌గా జీవీ.శేషగిరిరావు మంగళవారం విధుల్లోకి చేరారు. పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు మండలం నుంచి జగ్గయ్యపేటకు బదిలీపై రాగా, ఇప్పటి వరకు తహసీల్దార్‌గా ఉన్న మన్నె సూర్యారావు తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేటకు బదిలీ అయ్యారు. తహసీల్దార్ శేషగిరిరావుకు స్థానిక కార్యాలయంలోని రెవెన్యూ అధికారులు, ఉద్యోగ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. డీటీ నాగరాజు, ఆర్ఐ ఉప్పెల్లి ఆనందబాబు, ఎలక్షన్ డీటీ కిషోర్‌బాబు, మండల సర్వేయర్ కె.అనూష్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస కుమార్, వీఆర్వోలు, వీఆర్ఏలు, సిబ్బంది స్వాగతం పలికినవారిలో ఉన్నారు. అడ్మినిస్ట్రేషన్ విభాగాన్ని పరిశీలించిన ఆయన కిందిస్థాయి సిబ్బంది వరకు అందరూ సమన్వయంతో పనిచేసుకుంటూ ముందుకు పోవాలని, ప్రభుత్వ పనులను త్వరిగతిన తగు సమయంలో పూర్తిచేయాలని సూచించారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన..

పేట మండలంలోని వేదాద్రి, జయంతిపురం, పోచంపల్లి, బండిపాలెం, గౌరవరం గ్రామాలలో తహసీల్దార్ పర్యటించారు. ఆయా గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు.



తహసీల్దార్ శేషగిరిరావుకు స్వాగతం పలుకుతున్న రెవెన్యూ సిబ్బంది

ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని పురాతన ఆలయమైన శ్రీవరదరాజస్వామి దేవస్థానానికి నూతన ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులు కోరుతున్నట్లు దేవస్థాన ఈవో సీ జయప్రకాష్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలవారు ఉన్న శ్రీస్వామివారి ఆలయ కార్యాలయంలో దరఖాస్తులు పొందాలన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను విజయవాడలోని జిల్లా దేవదాయశాఖ అధికారి కార్యాలయంలో ఈనెల 22వ తేదీ లోగా అందజేయాలని కోరారు.

మదర్ థెరిస్సా ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

మైలవరం: మైలవరంలోని మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని ప్రవాసాంధ్రులు, ట్రస్ట్ గౌరవాధ్యక్షురాలు శ్రీపద్మ అన్నారు. మైలవరం మండలం వెల్వడం గ్రామంలో మహిళల ఉపాధిని మంగళవారం ఆమె స్వయంగా పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాలలో మహిళలు ఆర్థికంగా ఎదగడానికి తమ వంతు సహకరించడం సంతోషంగా ఉందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నపుడు మహిళలు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఓర్పుగా కష్టపడి కుటుంబాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. వెల్వడంలో ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కుట్టుమిషన్లను ఏ విధంగా ఉపయోగిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆశాజ్యోతి (యూఎస్ఏ), ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు

జిల్లా గిరిజన సంక్షేమాధికారి సునీత

మైలవరం: విద్య ద్వారానే సమాజంలో వ్యక్తులకు గుర్తింపు లభిస్తుందని ఎన్టీఆర్ జిల్లా గిరిజన సంక్షేమాధికారి జె. సునీత అన్నారు. మైలవరంలోని లీలావతి యూపీ గిరిజన పాఠశాలను వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆమె సందర్శించి మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం స్థానిక విద్యాశాఖాధికారి-1 పీవీ నరసింహారావు పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రాజక్టు వర్కు, విద్యా విషయాలను గమనించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడతా లక్ష్మీనారాయణ, కార్యదర్శి జె.రాధాకుమారి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా గిరిజన సంక్షేమాధికారి సునీత

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ఎ.కొండూరు: కృష్ణారావుపాలెం బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం 8వ తరగతి విద్యార్థులకు ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్య గనియా ట్యాబ్‌లను మంగళవారం అందజేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అనేక పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారన్నారు. నాయకులు పర్వతనేని చంద్రమోహనరావు, కాలసాని చెన్నారావు, పెదబాబు పాల్గొన్నారు.

దీక్షాస్వాముల నగర సంకీర్తన

పెనుగంచిప్రోలు: శ్రీతిరుపతమ్మవారి దీక్షాస్వాములు మంగళవారం గ్రామంలో నగర సంకీర్తన నిర్వహించారు. శ్రీగోపయ్య సమేత తిరుపతమ్మవారి విగ్రహాలతో గ్రామంలోని డౌన్ సెంటర్ నుంచి కోలాట నృత్యాలు, భజన గీతాలతో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న దీక్షా స్వాముల భజన

పెనుగంచిప్రోలు: అమ్మయే శరణం తిరుపతమ్మ... స్వామియే శరణం గోపయ్య అంటూ గ్రామంలో మంగళవారం రాత్రి శ్రీతిరుపతమ్మ అమ్మవారి దీక్షా స్వాముల భజన కార్యక్రమం కనుల పండువగా నిర్వహించారు. అమ్మవారి రంగుల మండపంలో అమ్మవారు, స్వామి వార్ల ప్రతిమలను ఏర్పాటు చేశారు. ముందుగా పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయ అర్చకులు నేతృత్వంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా రేపల్లెకు చెందిన కళాకారులు పాడిన పాటలు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. గ్రామంలోని దీక్షా స్వాముల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భజన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో దీక్షా స్వాములు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.



ఊరేగింపులో దీక్షాస్వాములు



భజన కార్యక్రమంలో పాల్గొన్న దీక్షాస్వాములు

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేటలోని బలుసుపాడు రోడ్డులో ఉన్న డాక్టర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి (ఇంగ్లిషు మీడియం), ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం (ఇంగ్లిషు మీడియం) ఎంఈసీ, సీఈసీ గ్రూపులలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుజాత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక జరుగుతుంద న్నారు. అర్హులైన అభ్యర్థులు htt pr://apbrafcet.apcfrr.in వెబ్‌సైట్‌లో ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 5వ తరగతి వారికి మార్చి 10వ తేదీన, ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ఇంటర్మీడియెట్ ప్రవేశ పరీక్ష మార్చి 10వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు నిర్వహిస్తామన్నారు. వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆటోను ఢీకొట్టిన కారు: ఇద్దరికి తీవ్ర గాయాలు

జి.కొండూరు: ఎదురెదురుగా వస్తున్న కారు, ఆటో ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. సేకరించిన వివరాల ప్రకారం.. వెలగలేరు గ్రామానికి చెందిన యర్రగుంట ప్రభుదాసు, అతని భార్య నాగమణితో కలిసి జి.కొండూరుకు మంగళవారం మధ్యాహ్నం ఆటోలో బయలుదేరారు. ఆటో వెలగలేరు గ్రామంలోని గాంధీబొమ్మ సెంటర్‌కు రాగానే ఎదురుగా వచ్చిన కారు ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోడ్రైవర్ విజయవాడకు చెందిన శ్రీనివాసరావుతో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ నాగమణికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రభుదాస్ స్వల్పంగా గాయపడ్డాడు. క్షతగాత్రులను వెలగలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు. జి.కొండూరు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

లయనిజమ్‌పై అవగాహన అవసరం

మైలవరం: ప్రతి ఒక్కరూ లయనిజమ్ గురించి తెలుసుకోవాలని ద్వారకా తిరుమల దేవస్థానం చైర్మన్ ఎస్వీ సుధాకరరావు అన్నారు. మైలవరంలోని ఆయన కార్యాలయంలో ఎస్వీఆర్‌జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజన్ సెంటర్ ఎక్విప్‌మెంట్ (కంటి చూపును పరీక్షించే పరికరాలు)ను మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ విసన్నపేట వారికి అందజేసి మాట్లాడారు. నివృతరావు పాల్గొన్నారు.